మినీ కథ

# రైన్ బో

సౌదామిని

"నిప్పుని ముద్దెట్టుకుంటే ఏమౌతుందీ అంట!! రైలుకింద తలదూరిస్తే పరిణామం?-ఈ రెంటికన్నా పరమఖచ్చితమైన విషయం జగన్నాథశర్మతో చెలగాటం-అంటే ఆయన శీలాన్ని శంకించటం" వగైరా-చెప్పాలంటే-అతని నిజాయితీ, జీవన పద్ధతులూ విశేషించి ప్రిన్స్‌పుల్స్ అనేవి అతని శరీరపు బృహద్ధమని! అల్లాంటి జగన్నాథశర్మ కుమారుడికా ఈదుష్ప్రవర్తన!! "హమ్మ వాడిమొహం ఈడచా!!.... కుర్రాడు ఏదో స్కూలికి తగులడి చదువు అఘోరిస్తాడనుకుంటే పీడిమొహం ముండా-ఆ వంశం ఏమిటి! ఆతండ్రేవిటీ, ఆఇది ఏవిటీ-హమ్మమ్మ-చెడబుట్టాడు ఆ తండ్రికి. ఈసంగద్దెలిస్తే ఆ అగ్నిహోత్రం ముండావాడు గుటుక్కున గుండాగి చచ్చినా చావగలడు!"

ఆఫీసు మహా యంత్రంలో ముఖ్య ఇంధనం జగన్నాథశర్మ. కుటుంబదుర్భర నౌకకి చుక్కాని - జీవన మహారణరంగంలో, అప్పులాళ్ళ చిత్ర విచిత్ర వ్యూహాల్లో నెగ్గుకొస్తున్న ఖడ్గవీరుడు జగన్నాథశర్మ - ఉత్తమ ఇల్లాలు, ఉత్తమ సంతతి - మొత్తం ఎనమండుగురు. ఎల్లా ఈదుతున్నాడోగాని మంచి ముండావాడు. జగన్నాథశర్మ!

"ఇటుచూస్తే తొమ్మిదోక్లాసు చదివే గుంటన్నరవెధవ స్కూలు విడిచాక తిన్నగా ఇంటికిఏడవక్కర్లే?! .... అంటే వుద్దేశం ఇపుడు లౌలెటర్స్ రాసే వుద్యమంలో వున్నాడనిగాదూ, బీడీ, సిగరెట్టు మద్యపానాదులూకావు-ఐతేవటుకు ? .... ఇవ్వాళ ఇల్లా చెడితే రేపు మరోలా చెడచ్చు - ఆదేదో సామెత చెప్పినట్టు-హమ్మో-ఆ ఉత్తమ ఇల్లాలు సావిత్రమ్మ ఉరెట్టుకుంటుంది, పిల్లలు ఉప్పుపాతరేసుకుంటారు, హరి దౌర్భాగ్యుడా సాయంత్రం విద్యానగర్‌లో ఇంటివాళ్లు చూడరని, చిక్కడపల్లి ఆటోరిపేరింగు షాపులో - ఆపని వెధవల సరసన-పీడి కడుపుడక-చచ్చి ఆటోక్లీనింగు, రంగులు పులవడవా ? పైగా ఆ వెధవ తుక్కు జిడ్డు సంగిరి బట్ట వేసుకుని!.... వాడిచ్చే ఐదురూపాయలకు వాడి వెధవన్నర కక్కుర్తి - బ్రాకెట్టుగాని ఆడే వయసుగాదే? ఎందుకాదబ్బు వెధవకి! - సినిమాలా? చెప్తా చెప్తా వెధవని - తోలు తీయించేస్తా వాడి తండ్రితో చెప్పి - హమ్మ - హమ్మ...."

○ ○ ○ ○

"అల్లా నిలువు గుడ్లెట్టి చూస్తావే - చెప్పిచావు! ఆటో షాపులో పని చేసేవా

లేదా?" జగన్నాధశర్మ గర్జన

"మాట్లాడవేరా నంగిలా-దరిద్రుడా-చెప్పేఏడు - అక్కడెక్కడో పన్జేసేవా లేదా? పెద్దవారు శాస్త్రిగారు ఇవాళ నిన్ను రోడ్డుమీద చూడబట్టి తెల్సింది - ఏం మమ్మల్ని ఈమాత్రం బతకనియ్యవేంటి? చెప్పు" అంది సావిత్రమ్మ

సావిత్రి

జగన్నాధశర్మ కుర్రాడి చెయ్యిపుచ్చుకున్నాడు,

"ఏడవకు నాన్నా - నీకు వచ్చేనెల ఓలాగో, ఓచొక్కావో కొనిపెడతా - ఏంచెయ్యను చెప్పు నీచేత కూడ పనిచేయించాల్సి వస్తోంది - నా బంగారు తండ్రీ,

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమ పొందిన కార్టూన్లు



"కొట్టకమ్మా - కొట్టకు" పిల్లలంతా సావిత్రమ్మ కాళ్లు చుట్టేశారు - రిపోర్టు ఇచ్చిన శాస్త్రిగారు జగన్నాధశర్మ అనే నిప్పుని పక్కగదిలోకి లాక్కెళ్ళారు కాలనీకుండా-

శాస్త్రిగారెళ్ళిపోయాక - రాత్రి పదింటప్పుడు, కళ్ళు తుడుచుకుని స్టౌలో పుల్లగీసి పడేసింది వంటకని శ్రీమతి

నరే-జాగ్రత్తనాన్నా పనిమానెయ్యకు ఎంతొస్తేఅంత ఆటోషాపులో ఆ వెల్డింగ్ వెర్కూ అవీ చార్త కంటికి ప్రమాదం - ఏం -"

కుర్రాణ్ణి గట్టిగా తలమీద ముద్దెట్టుకున్నాడు "శాస్త్రిగారి మాటకేం ఆయనక ఈ సంగతి ఇదివరలో నేనే చెప్పలేదు. నువ్వు పన్చేస్తున్నట్టు ఎవళ్ళకీ చెప్పక-నేనూ చెప్పన మరి తెల్సిందా" ★